ఎటు చూసినా అభివృద్ధే


53వ వార్డులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ హరివెంకటకుమారి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు


49వ వార్డులో శిలాఫలకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మేయర్ హరివెంకటకుమారి, కె.కె.రాజు

- మేయర్ గొలగాని హరివెంకటకుమారి
- 53వ వార్డులో రూ.3.43 కోట్ల పనులకు శంకుస్థాపన
- 49వ వార్డులో రూ.2.16 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

మద్రిపాలెం: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఎటు చూసినా అభివృద్ధి పరుగులు తీస్తోందని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. 53వ వార్డులో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రూ.3,43,30,000 వ్యయంతో పార్వతీనగర్, గ్రీన్ గార్డెన్స్, శ్రీరాంనగర్, శివనగర్, ఆంధ్రకేసరి నగర్, జాకీర్ హుస్సేన్ నగర్, ఎఫ్‌సీఐ నగర్, నరేంద్రనగర్ ప్రాంతాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు వంటి పనులకు నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజుతో కలిసి ఆమె కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అనేక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వార్డు, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. కె.కె.రాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులాంటివని, ప్రతి క్షణం ప్రజల కోసమే పాటు పడుతున్న ఏకైక నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ 53వ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, ఈఈ మచ్చిరాజు, డీఈ భరణి, ఏఈ రత్నాకర్, మండల ఇన్‌చార్జ్‌లు పైడి కృష్ణారావు మాస్టర్, అమర్‌రెడ్డి, 53వ వార్డు నాయకులు షేక్ బాబ్జి, సదరం జ్ఞానేష్, రామలక్ష్మి, హనుమంతు, నబీ, సుశీల, జ్యోత్స్న, జయ, బాలాజీ, సంపత్, భాను, కృష్ణ, భాస్కర్, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా జగనన్న పాలన

మురళీనగర్: ప్రజా సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. 49వ వార్డులో రూ.2,16,80,000 నిధులతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ప్రశాంతి పార్కు వద్ద వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజుతో కలిసి ఆమె శంకుస్థాపన చేసి పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పేద కుటుంబం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందుకుంటోందని చెప్పారు.

కళ్లెదుటే అభివృద్ధి: కె.కె.రాజు

సమన్వయకర్త కె.కె.రాజు మాట్లాడుతూ విశాఖ నగరం అభివృద్ధికి చిరునామాగా మారిందన్నారు. అద్దం లాంటి రహదారులు కళ్లెదుట కనపిస్తుంటే ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. ప్రజలు సంతోషంగా బతకడాన్ని చూసి ఓర్వలేక కావాలని విమర్శిస్తున్నాయన్నారు. 49వ వార్డులోని మురళీనగర్, అయ్యప్పనగర్, పట్టాభిరెడ్డితోట ప్రాంతాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి మేయర్ హరివెంకటకుమారి, కె.కె.రాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, జీవీఎంసీ ఈఈ మచ్చిరాజు, డీఈ భరణి, భట్రాజ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.రవి కుమార్, 49వ వార్డు నాయకులు జి.వెంకటరావు, సిహెచ్.శ్రీను, ఎస్.చంద్రశేఖర్, అంజనాదేవి, ఎం.హరి, ఢిల్లీ రావు, షేక్ రెహ్మాన్, సుధాకర్, బి.సరస్వతి, చైతన్య, ఎ.శ్రీను, చంద్రమౌళి, శకుంతల, మంగ, అచ్యుతవేణు, శ్యామల, మున్నా, అప్పలనాయుడు, జె.వెంకటరావు, శంకర్, జేసీఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, కర్రి రామారెడ్డి, ఎస్.శ్రీను, ఏవీఎన్ రాజు, కె.చిన్నా పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలి


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆచార్య విశ్వనాథ్

సీతంపేట: భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షుడు పంపాన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్‌లో భారత్ కో జానో క్విజ్ పోటీలు నిర్వహించారు. పరిషత్ ప్రాంత అధ్యక్షుడు వంకాయల సన్యాసిరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ మేధస్సును ప్రదర్శించారు. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కె.విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మేధాశక్తిని పెంపొందించుకుని ఎన్నుకున్న రంగంలో రాణించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వై.సత్యారావు, పరిషత్ జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్‌చంద్ జైన్, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, క్విజ్ పోటీల సంధానకర్త ఎం.జగదీష్, సంస్థ కార్యదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జి.ఎస్.వి.మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి సందడి


రంగవల్లిని తీర్చిదిద్దుతున్న విద్యార్థినులు

సీతంపేట: సీతంపేట మెయిన్ రోడ్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు సందడిగా నిర్వహించారు. సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, ఫ్యాకల్టీ సంప్రదాయ వస్త్రధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు, హ్యాండ్‌మేడ్ వర్క్స్, రంగోళి, ర్యాంప్ వాక్‌తో అలరించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ హేమసుందర్ టింక, ఫ్యాషన్ డిజైనింగ్ విభాగాధిపతి అమృత, ఇంటీరియర్ డిజైనింగ్ విభాగాధిపతి సునయన, హెచ్‌ఆర్ డైసీ ఫ్లోరెన్స్, భార్గవి పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో అవకతవకలు సహించం

మహారాణిపేట: రేషన్ సరకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు ఈ.లక్ష్మీరెడ్డి హెచ్చ రించారు. శుక్రవారం జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్యప్రకాశరావుతో కలిసి ఆయన నగరంలోని పలు రేషన్ డిపోలు, రేషన్ సరకుల పంపిణీ వాహనాలను తనిఖీ చేశారు. ముందుగా కంచరపాలెంలో రేషన్ పంపిణీ వాహనాన్ని తనిఖీ చేసి, బియ్యం స్టాక్ ఎంత వచ్చింది, ఎంత పంపిణీ చేశారు? తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్డుదారులతో మాట్లాడి రేషన్ పంపిణీలో సమస్యలపై ఆరా తీశారు.

పోషకాహారంతో ఆరోగ్యానికి మేలు


గర్భిణులు, బాలింతలకు సూచనలిస్తున్న కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ

సీతంపేట: ప్రతి రోజూ క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధకత పెరిగి ఆరోగ్యానికి మేలు జరుగుతుందని 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ అన్నారు. తాటిచెట్లపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ అన్ని విటమిన్లు, మినరల్స్ గల ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, గుడ్లు, గింజ ధాన్యాలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఆకుకూరలు తీసుకోవడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరిగి వ్యాధి నిరోధకత పెరుగుతుందన్నారు. బిడ్డ ఆరోగ్యం కోసం గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు ఇళ్లు కేటాయించాలి


భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టికి వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

సీతమ్మధార: కొమ్మాది, బక్కన్నపాలెం, రేవళ్లపాలెం గ్రామాల్లో భూములు కోల్పోయిన తమకు వెంటనే ఇళ్లు కేటాయించాలని బాధిత రైతు కుటుంబాలు కోరాయి. ఈ మేరకు శుక్రవారం బాధిత రైతులు సీతమ్మధారలో మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి వినతపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 40 ఏళ్ల కిందట వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం కుటుంబానికి ఎకరా భూమి చొప్పున సర్వే నంబర్ 3లో 86 కుటుంబాలకు ఇచ్చారన్నారు. అప్పులు చేసి భూములపై పెట్టుబడి పెట్టామని, నష్టపరిహారం ఇవ్వకుండా వాటిని తీసుకున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ 15 రోజుల్లోగా బాధితులందరికీ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, డి.అప్పలరాజు, గ్రామ సంఘ నాయకులు ఎస్.పైడితల్లి, నాగరాజు, బంగారమ్మ, అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు ట్రామా కౌన్సెలింగ్


రైలు ప్రమాద బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకృష్ణ

తాటిచెట్లపాలెం: అలమండి–కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదంలో గాయపడి రైల్వే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారికి, ఒత్తిడిలో ఉన్న వారి బంధువులకు ప్రత్యేక వైద్య నిపుణులతో శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వాల్తేర్ డివిజనల్ రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ తిరుఅరుల్ జోతి, ఏసీఎంఎస్ డాక్టర్ ఆర్.చారుమతిల నేతృత్వంలో మానసిక ఒత్తిడి, ఆందోళనలను అధిగమించేందుకు పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్‌పై కౌన్సెలింగ్ చేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ ఆదేశాలతో బాధితులకు నిరంతరం సేవలందిస్తూ, వారిని మానసికంగా సిద్ధపరచాలని సూచించారు. ఈ మేరకు కేర్ హాస్పిటల్‌కు చెందిన సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీకృష్ణతో రైల్వే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు, వారి కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ చికిత్స వల్ల ట్రామా రోగులకు మానసిక స్థైర్యాన్ని ఇవ్వవచ్చని డీఆర్ఎం తెలిపారు.

కాశీ రైలు కంచికేనా..?

- అట్టహాసంగా ప్రారంభించారు.. పొడిగింపు మరిచారు
- ఇప్పటికీ పట్టాలెక్కని మరో రైలు


ఏప్రిల్‌లో ప్రారంభించిన కాశీ వీక్లీ స్పెషల్ ట్రైన్ (ఫైల్)

తాటిచెట్లపాలెం: ఈ ఏడాది ఏప్రిల్ వరకు కాశీకి రైలు లేదని ఉత్తరాంధ్ర వాసులు బాధపడేవారు. ఎట్టకేలకు ఏప్రిల్‌లో కాశీకి వీక్లీ స్పెషల్ రైలు మంజూరై పట్టాలెక్కింది. విశాఖపట్నం–బనారస్–విశాఖపట్నం(08588/08587) వీక్లీ స్పెషల్ రైలుగా విశాఖ నుంచి ప్రతీ బుధవారం బయలుదేరేది. అది కాస్తా వివిధ కారణాలతో మధ్యలో కొన్ని రోజులు నడిచేది, కొన్ని రోజులు రద్దయ్యేది. ఇది ప్రత్యేక రైలు కావడంతో దీని కాలపరిమితి అక్టోబర్ 26తో ముగియడంతో పూర్తిగా నడవడం లేదు. ప్రస్తుతం కాశీ రైలు లేదు. ఇప్పటివరకు పొడిగింపు రాలేదు. భవిష్యత్తులో ఈ ట్రైన్ ఉంటుందా.. ఉండదా అని ప్రయాణికుల్లో, ఉత్తరాంధ్ర వాసుల్లో ఒకటే ఆందోళన. ఈ రైలు ద్వారా డైరెక్టుగా కాశీకి చేరుకునే ప్రయాణికులు ఎంతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని సాగించేవారు. ఇది కాస్తా లేకపోవడంతో మళ్లీ పాత కష్టాలు మొదలయ్యాయి.

ఇలాగే మరో రైలు కథ..

వారణాసి – సంబల్‌పూర్ – వారణాసి (18312/18311) రైలును విశాఖపట్నం వరకు పొడిగిస్తున్నట్లు స్వయానా రైల్వే మంత్రి సెప్టెంబర్ 25న ప్రకటించడం, ఆయనకు జేజేలు పలకడం జరిగాయి ఈ ప్రకటన చేసి సుమారు నెలన్నర కావస్తున్నా.. దీనిపై ఎటువంటి చర్యలు లేవు. ఇది ఎప్పుడు పట్టాలెక్కుతుందో.. విశాఖ వాసులు ఆశలు తీరేదెప్పుడో తెలియని పరిస్థితి. విశాఖపట్నం నుంచి వారణాసికి రెండు రైళ్లని మురిసిపోయాం. కానీ ఆ ఆనందం కేవలం కొద్ది రోజుల్లోనే ఆవిరైంది. అధికారులు స్పందించి విశాఖ నుంచి నడిచే వీక్లీ స్పెషల్ రైలును కొనసాగించాలని, సంబల్‌పూర్ రైలును కూడా విశాఖ వరకు పొడిగించి వెంటనే పట్టాలెక్కేలా చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర, విశాఖ వాసులు కోరుతున్నారు.

జాతీయ బాలల ఉత్సవానికి 'ఎస్ఎఫ్ఎస్' విద్యార్థులు


విద్యార్థులతో స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ మనోజ్

సీతమ్మధార: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో జరిగే జాతీయ బాలల ఉత్సవానికి సీతమ్మధారలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ మాట్లాడుతూ బాలభవన్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన బి.పూజిత చందన, వి.కమలిని శ్రీ వర్ష, బి.అనురాధ పాల్గొంటున్నట్లు చెప్పారు. నృత్యదర్శకుడు నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 180 మంది బాల కళాకారులు ఎంపికయ్యారని తెలిపారు. ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులు 17న జాతీయ సమైక్యతను చాటి చెప్పే నృత్యం, 18న బెంగాలీ జానపద నృత్యంను ప్రదర్శిస్తారని చెప్పారు. ఎంపికైన బాలలను మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ప్రొఫెసర్ కె.వి.రమణ అభినందించారు.

జ్ఞానవంతుల కన్నా.. అనుభవశాలి మిన్న


మాట్లాడుతున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి

కంచరపాలెం: సమాజంలో పది మంది జ్ఞానవంతుల కన్నా.. ఒక్క అనుభవశాలి మేలని జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. 55వ వార్డు కంచరపాలెం ధర్మానగర్ అంబేడ్కర్ గ్రంథాలయంలో ఉత్తరాంధ్ర సామాజిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాలు, మురికివాడల్లో ప్రాథమిక చికిత్సలపై ప్రజా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు ప్రక్రియ జరగాలంటే ప్రజాబలం ప్రభుత్వాలకు తెలియాలన్నారు. మన జీవనశైలి, ఆహార నియమాలు సక్రమంగా పాటిస్తే ఎటువంటి రోగాలు రావన్నారు. గ్రామాల్లో యువతకు, పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక చికిత్స మీద గ్రామీణ వైద్యులు శిక్షణ ఇస్తే జీవితాంతం మనలను రక్షిస్తారన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడు జంగం జోషి, కలాం, ఎం.తిరుపతిరావు, ఎ.శ్రీనివాసరావు, కోన ప్రకాష్, స్థానిక ఆర్ఎంపీలు బి.శంకరం, వెంకటరావు, సూర్యకళ, లోకేశ్, గణేష్, మురళీ, అన్నపూర్ణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 54 మందికి ఉద్యోగాలు


అభ్యర్థులకు సూచనలిస్తున్న అధికారి సుబ్బిరెడ్డి

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిదని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్) తెలిపారు. సుమారు 8 ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 275 ఉద్యోగ ఖాళీల భర్తీకి జరిగిన ఇంటర్వ్యూల్లో 156 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 54 మంది ఎంపికైనట్లు ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. వారికి సుబ్బిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. నిరుద్యోగ యువతకు పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఉపాధి అవకాశాల కోసం జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డ్రైడేతో దోమల నిర్మూలన

సీతంపేట: ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, తద్వారా మలేరియా, డెంగ్యూ జ్వరాలను వ్యాప్తి చేసే దోమల వృద్ధిని అరికట్టవచ్చని జీవీఎంసీ జోన్–5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ అన్నారు. 44వ వార్డు అబిడ్‌నగర్‌లో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే–డ్రైడే అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవీఎంసీ యాంటీ లార్వా సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి నీటి నిల్వలను పరిశీలించి, దోమ లార్వా పెరుగుతున్నట్లు గుర్తిస్తే నీటిని పారబోయాలన్నారు. ఏఎంహెచ్‌వో సునీల్ కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ జనార్దన్, మలేరియా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

సెమీస్‌కు బాలప్రణయ్, అపర్ణ

విశాఖ స్పోర్ట్స్: 67వ రాష్ట్ర అంతర్ జిల్లాల ఎస్జీఎఫ్ బ్యాడ్మింటన్ వ్యక్తిగత చాంపియన్‌షిప్ పోటీల్లో విశాఖ షట్లర్లు బాలప్రణయ్, అపర్ణ సెమీస్‌కు చేరుకున్నారు. అండర్–14 కేటగిరీలో బాలుర విభాగంలో చిత్తూరుకు చెందిన వేదవ్యాస్, బాలికల విభాగంలో అనంతపురానికి చెందిన నక్షత్ర సెమీస్‌లో ప్రవేశించారు. ఇక్కడి స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన వ్యక్తిగత పోటీల్లో సత్తా చాటారు. ఎస్జీఎఫ్ విశాఖ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన అండర్–14, 17 బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అండర్ 14 బాలుర విభాగంలో జి.ఎస్.వేదవ్యాస్(చిత్తూరు), ఎస్. మురారివెంకట్(అనంతపురం), కె.ఈశ్వరసాయి(అనంతపురం), ఎం.కృష్ణకార్తీక్(తూర్పుగోదావరి) సెమీస్‌కు చేరుకున్నారు. బాలికల విభాగంలో జె.నక్షత్ర, డి.యజ్ఞశ్రీ(అనంతపురం), డి.ఆశశ్రీ(ప్రకాశం), ఆర్.యశ్విత(కర్నూలు) సెమీస్‌లో ప్రవేశించారు. అండర్–17 బాలురలో పి.బాలప్రణయ్(విశాఖ), ఎ.త్రిలోక్(పశ్చిమ గోదావరి), కె.ఎస్ వెంకటప్రణీత్(తూర్పుగోదావరి), టి.నిఖిల్ ప్రకాష్(కర్నూలు, బాలికల్లో అపర్ణ(విశాఖ), ఎన్.సౌమ్యశ్రీ(తూర్పుగోదావరి), సీహెచ్ భవితశ్రీ(పశ్చిమగోదావరి), బి.హర్షిత(విశాఖ) సెమీస్‌లోకి దూసుకెళ్లారు.

పెయింటర్ ఆత్మహత్య


రాంబాబు మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ విజయకుమార్

సీతమ్మధార: ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు మహారాణి పార్లర్ సమీపంలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా.. 80 ఫీట్ రోడ్డు సమీపంలో నల్లి రాంబాబు(45) అనే వ్యక్తి భార్య సుజాత, కుమారులు వెంకటరావు, నీరాజ్‌కుమార్‌లతో కలిసి నివసిస్తున్నాడు. అతడు పెయింటింగ్ పనులు చేస్తుంటాడు. శుక్రవారం ఉదయం భార్య ఇంటి పనికి, భర్త పెయింటింగ్ పనులపై బయటకు వెళ్లిపోయారు. రాంబాబు తిరిగి ఉదయం 8.30 గంటలకు ఇంటికి వచ్చి తాళాలు పగలుగొట్టి లోపలకు వెళ్లి దూలానికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి మద్యపానంతోపాటు టీబీ వ్యాధి ఉంది. ఘటనా స్థలానికి సీఐ విజయకుమార్ చేరుకుని పరిశీలించారు. రాంబాబు ఆత్మహత్యకు గల కారణాలపై సీఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం


ఏజెంట్లతో సమావేశమైన కె.కె.రాజు

సీతమ్మధార: జీవీఎంసీ 24, 46 వార్డులకు సంబంధించి పోలింగ్ బూత్‌ల ఏజెంట్లతో బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు సమావేశమయ్యారు. ఏజెంట్లకు పలు సూచనలిచ్చారు. డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షుడు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్, మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాసరావు, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి పాల్గొన్నారు.

- పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి కె.కె.రాజు వినతులు స్వీకరించి పరిష్కరించారు.

ఎంజీఎఫ్‌లుగా ముగ్గురి చేరిక


వాకర్స్ డిస్ట్రిక్ట్–101 గవర్నర్ శుభకు దరఖాస్తులు అందిస్తున్న క్లబ్ సభ్యులు

మురళీనగర్: వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో ప్రతిష్టాత్మకంగా భావించే మహాత్మా గాంధీ ఫెలోషిప్(ఎంజీఎఫ్) సభ్యులుగా మురళీనగర్ వాకర్స్ క్లబ్ నుంచి ముగ్గురు సభ్యులు శుక్రవారం సభ్యత్వం స్వీకరించారు. ఈమేరకు సిహెచ్.వెంకటరావు, కె.వెంకటరావు, జి.రామకృష్ణ తమ దరఖాస్తులతోపాటు రూ.10,000 చొప్పున వాకర్స్ ఫౌండేషన్ ట్రస్టు పేరున చెక్కులు వాకర్స్ డిస్ట్రిక్ట్–101 గవర్నర్ ఉప్పలపాటి శుభకు మురళీనగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి సమక్షంలో అందించారు. కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు రాళ్లపల్లి సత్యనాథం, కె.జి.కృష్ణారావు, సిహెచ్.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గాయపడిన మహిళ మృతి

మద్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. కంచరపాలెం బాపూజీనగర్‌లో నివసిస్తున్న జి.శ్రీదేవి(55) అనే మహిళ ఈ నెల 7న ఇల్లు శుభ్రం చేసేందుకు ఒక స్టూల్ వేసుకుని పనిచేస్తున్న సమయంలో.. ఒక్కసారిగా ఆ స్టూల్ తిరగబడిపోయింది. దీంతో ఆమె కింద పడి తలకు బలమైన గాయమైంది. వెంటనే ఆమెను కుటుంబ సభ్యులు కేజీహెచ్‌కు తరలించారు. శ్రీదేవి అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. మృతురాలి కుమారుడు గొర్రిపాటి సంతోష్ ఫిర్యాదు మేరకు కంచరపాలెం సీఐ ఎస్.సాయి నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ సతీష్ కేసు దర్యాప్తు చేపట్టారు.

విశాఖలో విజయనగరం యువతి అదృశ్యం


యమ్మల నిర్మల

తాటిచెట్లపాలెం: విజయనగరానికి చెందిన ఓ యువతి విశాఖ రైల్వే స్టేషన్‌లో అదృశ్యమైనట్లు గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలిలా.. విజయనగరానికి చెందిన యమ్మల నిర్మల ఈ నెల 7న తన అన్నతో కలిసి విశాఖపట్నం వచ్చేందుకు విజయనగరంలో రైలెక్కింది. వీరు విశాఖ రైల్వేస్టేషన్‌లో దిగి జ్ఞానాపురం వైపు ఉన్న అక్క ఇంటికి వెళ్తుండగా యువతి తప్పిపోయింది. శుక్రవారం వరకు వెతికినా ఆమె కనిపించకపోవడంతో బంధువులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్మల మానసిక స్థితి సరిగా లేదని, గతంలో కూడా తప్పిపోయి రెండు రోజుల తరువాత తనే ఇంటికి చేరుకుందని, అలా వస్తుందని ఇప్పటివరకు ఎదురుచూసి ఫిర్యాదు చేసినట్లు ఆమె అన్నయ్య తెలిపాడు. వైలెట్ కలర్ చుడీదార్ ధరించిందని, చామన ఛాయ రంగు కలిగి ఉంటుందని చెప్పాడు జీఆర్పీ సీఐ ధనుంజయ నాయుడు ఆదేశాలతో ఎస్ఐ జి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఆచూకీ తెలిసిన వారు విశాఖ రైల్వే పోలీసులకు స్వయంగా గానీ లేదా 94406 27547, 9866413487 నంబర్లలో తెలియజేయాలని కోరారు.

అలరించిన కర్ణాటక గాత్ర కచేరీ


గీతం ఆలపిస్తున్న గాయని రిషిత లక్ష్మి

సీతంపేట: లలితానగర్ లలితా పీఠంలో శుక్రవారం నిర్వహించిన కర్ణాటక గాత్ర కచేరీ ప్రేక్షకులను అలరించింది. డాక్టర్ వి.గౌరీ రామ్మోహన్ శిష్యురాలు గన్నవరపు రిషిత లక్ష్మి పేరొందిన గీతాలను ఆలపించారు. అభీష్ట వరద, శంకరి శంకురు, పరమేశ్వర, సరసిజనాభ, రాగరత్న, రఘునాయక, గోవింద గోవింద గీతాలు పాడి ఆకట్టుకున్నారు. సరస్వతుల పార్థివ వయోలిన్‌పై, చైతన్య తాలాడ మృదంగంపై వాద్య సహకారం అందించారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ గాయని రిషితను సత్కరించి అభినందించారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
S.O.P.22/2023

Between:
1) **Sagiraju V.S.S. Ramachandra Raju**, S/o. late Subba Raju, Hindu, age 84 Yrs, R/at D.No.50-117-17/2/2, Flat No.V4, Krishna Varna Arcade, ASR Nagar Children Park, Seethammadhara, Visakhapatnam-13
2) **Sagiraju Venkata Subba Raju**, S/o. S.V.S.S. Ramachandra Raju, Hindu, age 64 Yrs, R/at D.No. 55-14-102, New PNT Colony, Near Venkateswara Temple, Seethammadhara, Visakhapatnam-13.
3) **Ganapathiraju Sudha**, W/o. late Sai Bhaskar, D/o. S.V.S.S.Ramachandra Raju, Hindu, age 62 Yrs, R/at D.No.50-117-17/8, Hill View Layout, near ASR Children Park, Seethammadhara, Visakhapatnam-13.
4) **Pinnamaraju Vidya**, W/o. Sudarsana Varma, D/o. S.V.S.S.Ramachandra Raju, Hindu, age 60 Yrs, R/at D.No.50-117-17/2/2, Flat No.V5, Krishna Varna Arcade, ASR Nagar, Seethammadhara, Visakhapatnam-13 ...Petitioners

And :
1) Finolex Industries Limited,
2) Nagarjuna Oil Refinery Limited
3) Laser Dot Limited ...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioners filed the above SOP to grant succession certificate in favour of 1 to 4 petitioners mentioned above in respect of the shares of deceased Sagiraju Lalitha, W/o. S.V.S.S. Ramachandra Raju (1st petitioner) and mother of S.V. Subba Raju, G. Sudha and P. Vidya (2 to 4 petitioners) for which the Hon'ble Court ordered General Notice for objections if any. The said matter is posted to **20-11-2023**. If any person is having any interest or claim over the said movable property may approach the Hon'ble Court at **10:30 A.M** on **20-11-2023** failing which the Hon'ble Court shall decide as per merits.

S.S.N. RAJU, S. ROHINI RAJU, Advocates, Visakhapatnam. Cell: 9440777768 & 9963632525